## తేదేపా ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తేదేపా నాయకులు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : చెన్నేకొత్తపల్లి మండల తెలుగు దేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి టిడిపి కార్యాలయంలో మంగళ వారం భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం బాబా సాహెబ్ అంబేద్కర్ అని, అంబేద్కర్ సిద్ధాంతాలు అనేక హక్కులు సాధించా రని, సామాజిక బందీల విముక్తి ప్రదాత అంబేద్కర్ అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ముత్యాలరెడ్డి, మాజీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాడం సూర్యనారాయణరెడ్డి, కేశవ గౌడ్, కోళ్లసూరి, మురళీగౌడ్, శివ,గేటు కిష్ట, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ధర్మవరం, డిసెంబర్ 6 ప్రభాతవార్త : అంబేద్కర్ సిద్ధాంతాలు ప్రపంచ తాత్వి కులకు, సమతుల్యమైనవి, తులనాత్మకమైనవి ఇన్‌చార్జ్ తహశీల్దారు ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భం గా మంగళవారం తహశీల్దా రు కార్యాలయంలో అంబేద్క ర్ వర్ధంతి సందర్భంగా సిబ్బందితో కలిసి తహశీ ల్దారు ఈశ్వరయ్య చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. అనంతరం వారు మాట్లాడుతూ.. సామాజిక బందీల విముక్తి ప్రధాత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ తన ఉపన్యాసాలు, రచనల ద్వారా పిడిత, తాడిత జనుల ఉద్ధరణకు కృషి చేసిన మహనీయుడని తెలిపారు. అంబేద్కర్ తన ప్రతిభాసంపత్తితో అస్పృశ్యుల గురించి, అనేక కమిషన్లకు వివరాలు అందించి అనేక హక్కులు సాధించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధకు, అన్ని వర్గాల వారు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నజీర్ అహ్మద్, భాస్కర్, గిరిధర్‌రెడ్డి, విష్ణువర్ధన్, మురళీ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు రెండురోజులు శిక్షణ

బత్తలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : మండలంలోని ప్రజాప్రతినిధులకు అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడంలో రెండురోజులు శిక్షణా కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ సాయి మనోహర్ తెలిపారు. మంగళవా రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని గ్రామపంచాయితీల అభివృద్ధి ప్రణాళిక 2023,24 సంవత్సరానికి గాను అన్ని పంచాయితీలలో అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు బుధవారం, గురువారం రెండు రోజులు ప్రజాప్రతినిధలకు శిక్షణా కార్యక్రమం వుంటుందన్నారు. బుధవారం అప్పరాశ్చెరువు, బత్తలపల్లి, ఈదుల ముష్టూరు, మాల్యవంతం, పోట్లమర్రి, సంజీవపురం, గురువారం దంపెట్ల, డి.చెర్లోపల్లి, గరిశనపల్లి, నల్లబోయినపల్లి, ఓబుళాపురం, తంబాపురం, సంగాల పంచాయితీలలోని ప్రజాప్రతినిధులకు ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ వుంటుందనానరు. మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిపి, జెడ్పిటిసి మెంబర్లు తప్పక హాజరు కావాలన్నారు.

## ప్రాణాంతక వ్యాదుల గుర్తింపులో పురోగతి సాధించాలి

### జిల్లా ప్రాణాంతక వ్యాదుల నియంత్రణా అధికారి తిప్పయ్య


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి తిప్పయ్య

బత్తలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : మండలవ్యాప్తంగా ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించడంలో మరింత పురోగతి సాధించాలని ఆశావర్కర్లకు జిల్లా ప్రాణాంతక వ్యాదుల నియంత్రణా అధికారి తిప్పయ్య ఆదేశించారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో జరుగుచున్న ఆశా డే సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గత నెలలో జరిగిన కుష్టువ్యాధి సర్వేపై సమీక్ష నిర్వహించారు. అంతేకాక క్షయవ్యాదిగ్రస్థుల గుర్తింపు, జనాభా ఆధారంగా లక్షణాలు గల వ్యాదిగ్రస్థులను గుర్తించడంలో పురోగతి సాధించాలన్నారు. మండల వ్యాప్తంగా 22 టిబి కేసులు మాత్రమే చికిత్సలో వున్నాయన్నారు. ప్రతి గర్భవతికి హెచ్ఐవి నిర్ధారణ పరీక్ష ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. అనంతరం అమలవుతున్న అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గంగిరెడ్డి, సీహెచ్ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నారమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. అంతేకాక మంగళవారం రోజు కావడంతో గైనకాలజిస్టు స్పెషలిస్టు డాక్టర్ అనన్య పాల్గొని గర్భవతులను పరీక్షించి పలు సూచనలు, సలహాలు అందజేశారు.

## ప్రపంచ మేధావికి ఘన నివాళులు..


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మంగళవారం అంబేద్కర్‌సర్కిల్‌లో విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజుఎంతో మంది ఉన్నత స్థాయిల్లోఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, తేదేపా జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిన్యాయవాది రాధాకృష్ణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్;జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, పట్టణ అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, కళ్లుమరి సర్పంచు గంగమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, దేదేపా సీనియర్ నాయకులు వడ్డే రఘురాం, ఓబన్న, నాగరాజు, వెంకట్, రాజు, లక్ష్మిపతి, మార్కెట్‌బాబు, ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసి మహాసభకు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు


బిసి గర్జనకు తరలివెళ్తున్న వైసీపీ శ్రేణులు

రొద్దం, డిసెంబర్ 6 ప్రభాతవార్త : విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ గ్రౌండ్‌లో నిర్వహించే వైసీపీ తలపెట్టిన జయహో బీసీ మహాసభ కు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బస్సులు, వాహనాల్లో తరలివెళ్లారు. వైసీపీ మండల కన్వీనర్ బోయ తిప్పమయ్య, ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మారుతిరెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు,డీలర్లు వైసీపీ నాయకులు, కార్యకర్త_లు తరలివెళ్లారు.

## దైవ భక్తి ద్వారా మానసిక ప్రశాంతత

### - శాంతవీర స్వామిజీ


స్వామిజీ చే విశేష పూజల దృశ్యం

అమరావురం, డిసెంబర్ 6 ప్రభాత వార్త : మండల పరిధిలోని తమ్మిడే పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వస దుర్గ పీఠాధిపతులు శాంతవీరమ్మ స్వామీజీ పాల్గొని ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు డాక్టర్. చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, రామప్ప, మంజునాథ్, దొడ్డీరప్ప, హనుమంతరాయ తదితరులతోపాటు భక్తాదులు స్వాగతించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో, అద్మాత్మీక చింతన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. గ్రామాల్లో దైవ కార్యక్రమాలు చేయడం ద్వారా గ్రామాల్లో వర్గ వైషమ్యాలు లేకుండా ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తారన్నారు. అనంతరం ఆలయ కమిటి వారిచే స్వామిజీకి సన్మానం చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు ఆంజనేయస్వామికి హారతి ఉత్సవాలు నిర్వహించారు. అదే విధంగా రాత్రి ఆంజనేయసా ్వమిని వెండి రథంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు.

## మూడు అంశాల టెండర్లకు కేవలం 6 బిడ్లు దాఖలు

### - అత్యవసర సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్న కార్యదర్శి


టెండర్ బాక్సులు తెరుస్తున్న దృశ్యం

ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాత వార్త : ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 3 అంశాలకు నిర్వహించిన సీల్డు కవర్ టెండర్లలో కేవలం 6 బిడ్లు దాఖలయ్యాయి. ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు టెండర్ల దాఖలుకు గడువు పెట్టారు. ఈక్రమంలో మంగళవారం సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌ల ఆధ్వర్యంలో టెండర్ బాక్సులను తెరువగా హైమాక్స్ లైట్ల మెటీరియల్ సరఫరా టెండరుకు 3 బిడ్లు, ఎలక్ట్రికల్ సామాగ్రి సరఫరా టెండరుకు రెండు బిడ్లు, ప్రజారోగ్య సామాగ్రి సరఫరా టెండరుకు కేవలం ఒక ఒక్క బిడ్ దాఖలైంది. ఈ సందర్భంగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ త్వరలోనే అత్యవసర సమావేశం నిర్వహించి బిడ్ల గూర్చి సభ్యులతో చర్చించిన తరువాత ఆమోదం లేదా తిరస్కరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కాగా ఎలాంటి ప్రచారం లేకుండానే టెండర్లు నిర్వహించడంవల్లనే నామమాత్రంగానే బిడ్లు దాఖలైనట్లు తెలుస్తోంది.

## అట్టహాసంగా ప్రారంభమైన అంతర్ కళాశాలల గ్రూప్-సి టోర్నమెంట్

### -ముఖ్య అతిధిగా హాజరైన ఎస్‌కేయూ వీసీ ప్రొ॥యం.రామక్రిష్ణారెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం శ్రీక్రిష్ణదేవ రాయ ఇంటర్ కాలేజియేట్ గ్రూప్-సి టోర్నమెంట్ 2022-23 అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన క్రీడాపోటీల ప్రారంభోత్సవ


గౌవర వందనం స్వీకరిస్తున్న ఎస్‌కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ॥యం.రామక్రిష్ణారెడ్డి


వాలీబాల్ క్రీడాపోటీలు కొనసాగుతున్న దృశ్యం

కార్యక్రమానికి ఎస్‌కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ॥యం.రామక్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా ఎస్‌కేయూ రెక్టార్ ప్రొ॥యం.వి.లక్ష్మయ్య, స్పోర్ట్స్ సెక్రెటరీ డా॥యం.వి.శ్రీనివాసన్, పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥యం.వి.వెంకటేశులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. జాతీయ, క్రీడా పతాకాల ఆవిష్కరణ అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 26 కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిధులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవచ్చన్నారు. టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో వాలీబాల్, హ్యాండ్‌బాల్, హాకీ, చెస్ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ ఎస్.నారాయణస్వామి, ఫిజికల్ డైరెక్టర్ బి.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

## డోన్ వైకాపా పరిశీలకుడుగా గుత్తి మాజీ ఎంపిపి కోన


మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

గుత్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : నంద్యాల నియోజకవర్గం, రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గానికి గుత్తి మాజీ ఎంపిపి కోన మురళీధర్‌రెడ్డి వైకాపా పరిశీలకుడుగా ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు వైకాపా ప్రత్యేక పరిశీలకులను నియమిస్తున్న విషయం విదితమే. తన నియామకానికి సహకరించిన అధిష్టానం , ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కోనా కృతజ్ఞతలు తెలిపారు. డోన్ నియోజకవర్గంలో వైకాపా అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గుత్తి విద్యార్థుల ఎంపిక

గుత్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయిలో జరిగే తైక్వాండో పోటీలకు స్థానిక సాయితేజ తైక్వాండో అసోసియేషన్‌కు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అనంతపురంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన తైక్వాండో పోటీలో గుత్తి విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఆల్‌రౌండర్ ఛాంపియన్‌షిప్ సాధించారు. 14 మంది విద్యార్థులు పోటీలకు ఎంపికయ్యారు. ఇంత పెద్దసంఖ్యలో విద్యార్థులు ఎంపికకావడం ఇదే ప్రథమమని శిక్షకుడు సాయితేజ పేర్కొన్నారు. విద్యార్థులను పలువురు అభినందించారు.


విద్యార్థులు ఎంపికైన దృశ్యం

## టిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లికానుకలు పంపిణీ


పెళ్లికానుకలు అందచేస్తున్న పరశురాముడు దంపతులు

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : తలారి పరశురాముడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ పేద కుటుంబానికి పెళ్లికానుకలు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో తిలక్‌నగర్‌కు చెందిన సంజీవప్ప కుమార్తె వివాహానికి అవసరమైన బియ్యం, దుస్తులు, నగదును పరశురాముడు దంపతులు కానుకలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్‌ను ఆశ్రయించిన ప్రతి పేద కుటుంబానికి తమవంతు సహాయం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి రాజశేఖర్, గౌతమ్‌రెడ్డి, షెక్షావలి, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి పలు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు రామాంజినేయులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మినారాయణ, కసాపురం స్వామిదాసు, బిఎస్‌పి నాయకులు శ్రీనివాసరాజు, జనసేన పార్టీ నాయకులు మణికంఠ, రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు అంబేద్కర్ సేవలను కొనియాడారు.

## బిఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులులు


డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

రొద్దం, డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు లీలావతమ్మ, రొద్దం మండల టిడిపి కన్వీనర్ నరహరి, సర్పంచ్ నాగరాజు, చంద్రశేఖర్‌నాయుడు, ఈసి హరీష్, గోవిందరాజులు,సురేష్ వెంకి నాగరాజు లు మంగళవారం రొద్దం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## విద్యార్ధులకు క్రీడా దుస్తులు పంపిణి


విద్యార్ధులతో ఉపాధ్యాయులు, వైకాపా నేతలు

బత్తలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : క్రీడల్లో రాణిస్తున్న విద్యార్ధులకు వైకాపా నేత క్రీడా దుస్తులను అందించి నట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీరాము లు తెలిపారు. మంగళ వారం కోడేకండ్ల గ్రామానికి చెందిన ఓబుళాపురం పంచాయితీ సర్పంచ్ బండి సరస్వతి భర్త బండి వీరనారప్ప రామాపురం ఉన్నత పాఠశాల విద్యార్ధులకు 20 జతల క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు విద్యతో పాటు క్రీడలలోనూ మరింత మెరుగ్గా రాణించాలని, తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం దుస్తులను పంపిణీ చేశారు. క్రీడా దుస్తులు అందించిన వీరనారప్పను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు సోమశేఖర్, పెదయ్య, చిన్న వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

### - ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టిడిపి శ్రేణులు


తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

రొద్దం, డిసెంబర్ 6 ప్రభాతవార్త : రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతుల కు రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల నుంచి తీవ్రమైన అన్యాయం చేస్తోందని.. బిసి కులస్తులు చేతి వృత్తులు, కులవృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ కదు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధి కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసారే తప్పా నిధులు ఏమాత్రం విడుదల చేయకుండా బిసిలు అన్యాయం చేస్తోందని.. బిసి కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేయాలని జీవో నెంబర్ 17 ను రద్దు చేయాలని విదేశీ విద్యను అమలు చేయాలని ప్రభుత్వాని న్ని డిమాండ్ చేస్తూ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం రొద్దం మండలం టీడీపీ నాయకులు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

## బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయాధికారి


బాధ్యతలు చేపట్టిన వ్యవసాయాధికారి పెన్నయ్య

విడపనకల్లు, డిసెంబర్ 6 ప్రభాతవార్త : మండల వ్యవసాయాధికారిగా హెచ్.పెన్నయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు మంచి సేవలు అందిస్తామని, ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. గతంలో వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన సునీతకుమారి అనంతపురం బిసి ల్యాబ్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన పెన్నయ్య సిబ్బందితో సమావేశమై సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి రైతులకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ వ్యవసాయ విద్యపై అవగాహన కలి ంచాలన్నారు. అనంతరం ఆయనను వ్యవసాయ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఎఇఒ రాఘవేంద్ర, వ్యవపసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవిష్ణుసమాజ్ సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

గోరంట్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని గ్రంథాలయంలో వికలాంగులు, పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తొలుత గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్‌ను పూలమాలతో సత్కరించిన అనంతరం చేతన్ సింగ్ వారి యొక్క యూనియన్ తరుపున వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం వికలాంగులకు, వృద్ధులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి శ్రీవిష్ణు సమాజ్ సంఘం తరుపున 70 మందికి సర్పంచు సరోజానాగేనాయక్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎంసి రమేష్‌నాయక్, శ్రీనివాసగుప్తా, అన్నపూర్ణ మెస్ ఆదినారాయణ, బాబయ్య, గంగాధర్ నాయక్, అక్కులప్ప పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంచుతున్న దృశ్యం →



## కన్యాకుమారి నుండి ఢిల్లీ వరకు యూనిటీ ఫ్రేం రన్


గ్లూకోజ్ పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త : ఎన్‌సిసి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కన్యాకుమారి నుండి ఢిల్లీ వరకు చేపడుతున్న 3 వేల కిలోమీటర్ల రన్ కర్నాటకకు చెందిన కల్నల్ కృష్ణసింగ్ బదవార్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ప్లాటినం జుబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా తలపెట్టిన యూనిట్ ఫ్రేం రన్ రాష్ట్రంలోని శ్రీసత్యసాయి జిల్లాకు చేరుకోగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 6వ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ సందీప్‌ముంద్రా, సుబేదార్ రవీంద్రపవార్, లెఫ్టినెంట్ ఫణీంద్ర, ఎస్‌డిజి కాలేజి ఎన్‌సిసి ఆఫీసర్ అరుణ్‌కుమార్, కొడిగినహళ్లి లెఫ్ట్ నెంట్ రంగనాథన్, ఆర్ట్ కళాశాల సీనియర్ డివిజన్ ఆఫీసర్ కాడెట్ అసఫ్‌ఆలీ నేతృత్వంలో రన్ గోరంట్ల మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, అడిషనల్ ఎస్‌పి రామ్మోహన్, పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా, గోరంట్ల సిఐ సుబ్బరాయుడు పాల్గొని వారికి గ్లూకోజ్ ప్యాకెట్లు అందచేశారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన తేదేపా జిల్లా అధ్యక్షులు మంజునాథ్


నివాళులు అర్పిస్తున్న తేదేపా నాయకులు

గుడిబండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మడకశిర నియోజకవర్గం లోని అంబేద్కర్ విగ్రహానికి తెలుగు దేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి


అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులు

విడపనకల్లు, డిసెంబర్ 6 ప్రభాతవార్త : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచం గర్వించతగిన ప్రముఖుల్లో అంబేద్కర్ ముఖ్యడన్నారు. అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిచేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘ సంస్కర్తన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని వారు కొనియాడారు. ఆర్థిక అసమానతలు తొలగించేందుకు ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారన్నారు. స్వేచ్ఛ సమానత్వం కొరకు తుదిశ్వాస వరకు ఆయన పనిచేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎర్రిస్వామి, సిపిఐ నాయకులు చెంద్రాయుడు, పాల్తూరు ఆనంద్, సింగాడి వీరప్ప, నాగేంద్ర, హనుమంతు, చెన్నప్ప, మొండ్ల పరశురాం, ఉలిగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగం


పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, డిసెంబర్ 6 ప్రభాత వార్త : మండలంలోని చీకలగురికి, డోనేకల్లు, కడదరబెంచి, విడపనకల్లు గ్రామాల్లో పత్తి పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు ఎఇఒ రాఘవేంద్ర మంగళవారం తెలిపారు. విడపనకల్లు మండల వ్యాప్తంగా పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నామన్నారు. పంటకోత ప్రయోగాల వల్ల రైతుకు మేలు జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డోనేకల్లు విఎఎ విజయభాస్కర్, చీకలగురికి విఎఎ లక్ష్మన్న, రియలన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, దళితనాయకులైన కండక్టర్ మల్లికార్జున, బొల్లె సుధీర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్.బి.ఆర్.అంబేద్కరని, బాబా సాహెబ్‌గా ప్రసిద్ది చెంది భారతరత్నగా అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక, సాధికారత కోసం తన జీవితం తుది శ్వాస వరకు పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయనేత, స్వతంత్ర భారత తొలిన్యాయమంత్రి, జాతీయోద్యమంలో తొలిదళితనేత అన్నారు. జీవితాంతం అణగారిన వర్గాల గొంతుకను వినిపించి వారి సాధికారతకు అంబేద్కర్ పాటుపడ్డారని కొనియాడారు. నాటి సమాజంలో వివక్షపై పోరాడి అంబేద్కర్ చేసిన పోరాటం ఎవరూ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సయ్యద్ బాషా, డీలర్ కిష్ట, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు సత్వరం ప్రారంభించండి

బుక్కపట్నం రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త


ప్రారంభానికి నోచుకోని పెట్రోల్ బంక్

మండల కేంద్రంలో బుక్కపట్నం, ముదిగుబ్బ ప్రధాన రహదారిపై నాగసంద స్వామి ఆశ్రమం వద్ద నూతనంగా ఏర్పాటు చేయబడిన పెట్రోల్ బంకులను త్వరగా ప్రారంభించిఉపయోగంలోకి తీసుకురావాలని మండలంలో ఉన్న వినియోగదారులు వాపోతున్నారు. యజమానులు గుర్తించి పెట్రోల్ బంకునుత్వరగా ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాష

కదిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చాంద్‌బాష మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశ కీర్తిని దశదిశలా వ్యాపింపచేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశానికే తలమానికంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమ్లా నాయక్, వనం గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండకమర్లలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజి నయులు ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘన నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాద్రి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అంజనేయులు, టిడిపి నాయకులు బాలక్రిష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, శంకరయ్య, మాజీ డీలర్ చంద్రాయుడు, ఇర్షాద్‌లు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

## దాతృత్వం చాటుకున్న ఆటో యూనియన్

అమడగూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని కస్సముద్రం గ్రామానికి చెందిన నరసింహులు గత నెల 30వతేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మంగళవారం స్థానిక భగత్‌సింగ్ ఆటో యూనియన్ స్టాండ్ ఆటో కార్మికులు దాతృత్వంతో నరసింహులు కుటుంబానికి రెండు బియ్యం ప్యాకెట్లు, నూనె, చక్కెర, నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ సందర్బంగా ఆటో కార్మికులు కుళ్లాయప్ప, మంజునాథ్ మాట్లాడుతూ నరసింహులుది నిరుపేద కుటుంబమని ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో నిత్యావసర సరుకులు అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోకార్మికుల యూనియన్ అధ్యక్షులు వల్లిపి మంజునాథ, ఆటో కార్మికులు కుళ్లాయప్ప, సుబహాన్, రమేష్, అశోక్, మనోహర్, వేణు, సుధాకర్, మునీంద్ర, మంజుల వెంకటరమణ, గంగులప్ప, మహబూబ్ బాష, నాగప్ప, బావయ్య, వల్లిపి రామాంజులు, మారప్ప, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందచేస్తున్న దృశ్యం

## గ్రామ వాలంటీర్‌ను తొలగించాలని ఎంపిడిఒకు వినతి

అమడగూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని చినగానపల్లి గ్రామ పంచాయతీ ఆకులవారిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా విధులు నిర్వహిస్తున్న గ్రామ వాలంటీరును విధుల నుండి తొలగించాలని ఆకువారిపల్లి గ్రామస్తులు మంగళవారం ఎంపిడిఒ షేక్‌నసీమాకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎంపిడిఒ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో విచారణ చేపట్టిన తరువాత గ్రామ వాలంటీర్‌పై చర్యలు తీసుకుంటామని వారికి సూచించారు.



వినతిపత్రం అందచేస్తున్న గ్రామస్తులు

## బిసి గర్జనకు తరలివెళ్లిన వైసిపి నాయకులు

అమడగూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని వైసిపి యువజన నాయకులు బుధవారం విజయవాడలో జరిగే బిసి గర్జన మహా సభకు బస్సులో బయలుదేరి వెళ్లారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బస్సు యాత్రను ప్రారంభించారు. బయలుదేరి వెళ్లిన వారిలో వైసిపి మండల కన్వీనర్ మెడికల్‌స్టోర్ సూరి రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, స్థానిక సర్పంచు షబ్బీర్, సహకార బ్యాంకు అధ్యక్షులు బొట్టు స్వామి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, కెవి రమణ, మండల వాలంటీర్లు, యువ నాయకులు మధురెడ్డి, అమడగూరు ఎంపిటిసి పెద్దప్పయ్య, చినగానిపల్లి సర్పంచు శంకర, గుండు వారిపల్లి ఎం పిటిసి శ్రీరాములు, చినగానపల్లి ఎంపిటిసి నారాయణ, కో అప్షన్ మెంబర్ ఖాజాపీర్, యువ నాయకులు గోపినాథ్, బాలాజీ, శివ, శ్రీకాంత్, చలపతి, గణేష్, తదితరులు వున్నారు.



వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ముదిగుబ్బ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అంబేద్కర్ 66వ వర్ధంతిని స్థానిక అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి గొప్ప కీర్తిని పొందాడని ఆనాటి అంబేద్కర్ రాజ్యాంగమే నేటికి అమలవుతుండడం సంతోషమన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి సభ్యులు కామ్రేడ్ రంగనాయకులు, ఆదెప్ప, పెద్దన్న, గోగుల రమణ, పెద్దనర సింహులు, కోటప్ప, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సేవాసమితి సభ్యులు

# మండల స్థాయి శిక్షణా కార్యక్రమం

నంబులపూలకుంట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

ఏపిఎస్ఐఆర్ఏ, పిఆర్ విజయవాడ వారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి)2023-24 సంవత్సరంనకు గాను అన్ని గ్రామ పంచాయతీల యందు ప్రణాళిక తయారు చేయు నిమిత్తం మండల పరిధిలో ఈ నెల 8.12.2022 వ తేది నుండి 9.12.2022తేది, 13.12.2022వరకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును. 08.12.2022 గురువారం ఉదయం 10:30 గంటలకు యంకె దిన్నె, వెలిచెలమల, గౌకనపల్లి మండల స్థాయి అధికారులు, 09.12.2022 శుక్రవారం ఉదయం 10:30 గంటలకు పి.కొత్తపల్లి, మేకలచెరువు, ఎదురుదొన, ఎన్‌పికుంట -1, 13.12.2022 మంగళవారం ఉదయం 10:30 గంటలకు దనియానిచెరువు, బలిజపల్లి, ఎన్‌పికుంట-2 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, యంపిటిసి సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు మరియు ఫీల్డు అసిస్టెంట్‌లు ఎన్‌పికుంట మండల పరిషత్ కార్యాలయం నందు ఒక రోజు శిక్షణకు హాజరు కావాల్సిందిగా కోరడమైనది. కావున ఈ శిక్షణా కార్యక్రమంను గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సర్పంచ్ మరియు ఎంపిటిసి సభ్యులకు శిక్షణ తేదిల గురించి ముందస్తు సమాచారమిచ్చి. శిక్షణా కార్యక్రమంకు హాజరుగునట్లు చూడవలసిందిగా కోరడమైనది.

## అంబెద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వజ్ర

నల్లచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిజెపి పార్టీ అధ్యక్షులు వజ్ర భాస్కర్‌రెడ్డి నల్లచెరువు మండల పరిధిలోని మారిసెట్టిపల్లి, చెరువువాండ్లపల్లి, హరిజనవాడలో భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజల మధ్య ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 2022 నాటికి అందరికీ గృహ సధుపాయం పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, దీనిలో భాగంగా పట్టణ పేదలకు గృహరుణాలు భారాన్ని తగ్గిస్తూ వడ్డీ రేటుపై ఇచ్చే సబ్సీడిని గణనీయంగా పెంచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ఈ నిర్ణయం తీసుకుందని ప్రజలకు వివరించారు. గృహ రుణాల వడ్డీరేటు సబ్సీడిని 6.5 శాతానికి పెంచాలన్న అంతర్ మంత్రిత్వశాఖల కమిటీ చేసిన సిఫార్సును మంత్రివర్గం అంగీకరించింది. ఈ సబ్సీడిని మురికివాడల్లో ఉండే ప్రజలకు, అల్పాదాయ కుటుంబాలకు వర్తింపజేశారు. దీనివల్ల పట్టణపేద కుటుంభాలకు రూ. 2.3లక్షల చొప్పున లబ్ధీ చేకూరుతుంది. 2022 నాటికి అందరికీ గృహ సదుపాయం పథకం కేంద్ర ప్రభుత్వం ద్వారా జూన్ 25న లాంఛనంగా ప్రారంభం. అందరికీ గృహ సధుపాయం పథకం పట్టణంలో జాతీయ పట్టణ నివాస మిషన్‌గా అమలుకానుంది. దీనిక్రింద వచ్చే ఏడేళ్ళలో రెండు కోట్ల కొత్త ఇళ్ళను పట్టణపేదలకు నిర్మించి ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది. దీనిని నాలుగు రకాలుగా అమలు చేయనుందని ప్రజలకు ఇంటింటికి వెళ్ళి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రఘునాథరెడ్డి, సుబ్బిరెడ్డి, రామాంజినేయులు, రమణ, వెంకట నారాయణ, ఇబ్రహీం, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అంబెద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వజ్ర భాస్కర్‌రెడ్డి

## సచివాలయం నందు అంబెద్కర్ వర్ధంతి వేడుకలు

నల్లచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామసచివాలయ -1లో మేజర్ పంఛాయతీ సర్పంచ్ బి. పంఛరత్నమ్మ, పంఛాయతీ సెక్రటరీలు వసుందరమ్మ, ఆనందుల ఆధ్వర్యం లో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజనీర్ మద్దయ్య, మండల ఇంజనీర్ హరీష్, వీఆర్ఓ ఆర్బజ్, లైన్‌మెన్ కృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ మెహతాజ్, మహిళా పోలీస్ లక్ష్మీదేవి, విఆర్‌ఏ రవీంద్ర, మాజీ ఎంపిటిసి రామచంద్ర, ఉత్తన్న, మోహన్‌రెడ్డి, కొండన్న, సూరి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



అంబెద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సచివాలయ సిబ్బంది

## బిసి మహాసభకు బయలుదేరిన మండల నాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని వైసిపి కార్యకర్తలు, బిసి కుటుంబ సభ్యులు విజయవాడలో వైకాపా ఆధ్వర్యంలో బుధవారం జరగబోయే బిసి మహాసభకు నల్లచెరువు మండల వ్యాప్తంగా వైసిపి శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాడని కానీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని బీసిలకు జగన్‌మోహన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నాడని అసత్యాలు పలుకుతున్నారని ఇప్పటికైనా రేపు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో బిసి మహాసభను జయప్రదం చేసేందుకు నల్లచెరువు మండల తరుపున భారీగా తరలివెళుతున్నామని వైస్‌ఎంపిపి నారాయణస్వామి, బిసి సెల్ మండల కన్వీనర్ రాజశేఖర్‌లు తెలిపారు. ఈ మహాసభకు బట్టి హైదర్‌వలి, పూలకుంట సర్పంచ్ ఇసుక వైసిపి నాయకులు నాగభూషణ యాదవ్, మహిళా సభ్యులు గౌరమ్మ, మాజీ సర్పంచ్ అక్బర్ తదితరులు మహాసభకు తరలివెళ్ళారు.



మహాసభకు బయల్దేరిన మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు

## అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే విరాళం

గాండ్లపెంట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

మండల కేంద్రం నందు డిసెంబర్ 14వ తేదిన అయ్యప్ప మండల పూజా కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి మంగళవారం రూ. 25వేలు విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని స్థానిక మండల అధ్యక్షులు తాతం జగన్‌మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుసన గారి సూర్య శేఖర్‌రెడ్డి ద్వారా అయ్యప్ప స్వామి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రహంతుల్లా, ఎంపిటిసి సభ్యులు మహమ్మద్, ఇక్బాల్, గోపాల్‌నాయక్,రాజారెడ్డి, యూనస్,రాందాస్ నాయక్, నరసింహములు, అయ్యప్పస్వామి భక్తులు బాలరాజు, గిరి, మహేష్, మారుతి, వాసు, మణికంఠరెడ్డి, పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేస్తున్న ఎంపిపి

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎస్.మొలకవారిపల్లి, పి.కొత్తపల్లి, బాలేపల్లి తండా, పూలకుంట పల్లి గ్రామాల్లో మంగళవారం కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట ఆదేశాల మేరు తేదేపా మండల కన్వీనర్ రాజ శేఖర్ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి ఇదే ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలేపల్లి దిగువతండా 5వ వార్డు మెంబర్ వైకాపా పార్టీనుండి అనిత భాస్కర్‌నాయక్‌లు టిడిపి పార్టీలోకి చేరారు. వారిని టిడిపి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంలో ఎల్లప్పుడు పనిచేస్తామని వార్డ్ మెంబర్ అనిత తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ అరాచక అవినీతి ప్రభుత్వానికి సాగనంపే వరకు పోరాడుతామని, వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర సంవత్సర పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలను నిండా ముంచేశారని, ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు మేధావులు, నాయకులు భావిస్తున్నారని ప్రజలకు అండగా నిలబడేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాబుసాబ్, మాజీ జెడ్పిటిసి నాగభూషన్‌నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ అశ్వర్తనాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎద్దుల అంజినప్ప, లక్ష్మిపతి నాయుడు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి యూ.గంగాధర్, తెలుగుయువత అధ్యక్షులు గుత్తాప్రసాద్‌నాయుడు, బిసి సెల్ అధ్యక్షులు దేవేంద్ర, ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, సియం అంజి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, సావిత్రమ్మ, జయరాంరెడ్డి, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఇదేం కర్మ ప్రభుత్వ పరిపాలన ప్రజలకు వివరిస్తున్న తేదేపా నాయకులు

## బడుగు, బలహీనవర్గాల అశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అంటరాని తనం నిర్మూలనకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఒక్క రు తెలుసుకోవాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయంతో కూడిన సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన పేద ప్రజలను దృష్టిలో వుంచుకుని రాజ్యాంగాన్ని రచించారన్నారు. భారత దేశానికి ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

## ప్రజాప్రతినిధులు, నాయకులకు సన్మానం

యాడికి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవారజెస్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల్లో పని చేసే సేల్స్ సూపర్‌వైజర్లు, సేల్స్ మెన్లకు వేతనాలు పెంచడం జరిగింది. దీంతో ఆ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సిఎం చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. అదేవిధంగా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, గుంత తిరపతిలను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బొంబాయి రమేష్‌నాయుడు మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో సిబ్బంది ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిర్ణీత ధరలకే మద్యం విక్రయించాలని, వినియోగదారుల పట్ల అంకిత భావంతో మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోట చౌదరి, సేల్స్ సూపర్‌వైజర్లు నరసింహులు, గంగాధర్, సేల్స్‌మెన్స్ శ్రీకాంత్, శివ, ఆది, పెద్దరాజు, మనోహర్, డిష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



నాయకులను సన్మానిస్తున్న ఉద్యోగులు

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

యాడికి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారగ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వున్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖామంత్రి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అనంత పురం డివిజనల్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ పెద్దపుల్లయ్య, యాడికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసింహులు, సూర్యుడు, రామాంజినేయులు, ఆదినారాయణ, కమ్మగిరిస్వామి, ఆర్టీసి డ్రైవర్ శేఖర్, టైలర్ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

యల్లనూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఎంపిపి గంగాదేవి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఓబులేసు, నాగభూషణ్, చిన్న మునేంద్ర, శ్రీరాములు, సుధాకర్ నాయక్, ఉపేంద్ర, పెద్దయ్య, రామాంజి నేయులు, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## అంబేద్కర్ ఆశయాలకు పాటుపడదాం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు పాటుపడదామని టిడిపి మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వారు మంగళవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కులాల వివక్షతను కూకటివేళ్లతో పెకలించడం కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చూపినటువంటి మహాగొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు అబ్దుల్ రహీం, పి.సరస్వతి, కౌన్సిలర్లు రసూల్‌బీ, ఎం.రమాదేవి, ఎం.వరలక్ష్మి, కె.మల్లికార్జున, ఆర్.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాలమహానాడు, స్మశానకార్మిక సంఘం నాయకులు మంగళవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బస్టాండ్ సర్కిల్‌లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ అంటూ ఆయనను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహా నాడు, స్మశానకార్మిక సంఘం నాయకులు సంబుదాసు, బాలన్న, చిన్న హుస్సేనీ, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు

## వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పుట్లూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులురెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, జిల్లా కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తిరునగరి, ఆంజనేయస్వామి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి దబ్బర వెంకటస్వామి నాయుడు, భజరంగ్‌దళ్ జిల్లా సహసంయోజక్ అనంత శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## మట్కాబీటర్ అరెస్ట్ - రూ.7,200 స్వాధీనం

యల్లనూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో మట్కా నిర్వహిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌సి కాలనీలో నీలం రవి అనే వ్యక్తి మట్కా నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపి అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 7,200 రూపాయల నగదుతో పాటు మట్కా పట్టీలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పండ్లతోటలను పరిశీలించిన ఎంపిడిఒ

పుట్లూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని వెల్లుట్ల, జంగమరెడ్డిపేట, మడుగుపల్లి గ్రామ పంచాయతీలో హార్టికల్చర్ కింద సాగులో వున్న చీనీ, దానిమ్మ, మామిడి పండ్లతోటలను మంగళవారం ఎంపిడిఒ యోగానందరెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా వాటరింగ్, కాపలాదారు, ఎరువులకు సంబంధించి డబ్బులు త్వరలో వారి ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. అదేవిధంగా మడుగుపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి హాజరు రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వాలంటీర్లు ఆయుష్మాన్ భారత్ మరియు లక్ష్యాల హౌస్‌హోల్డ్ సర్వే పూర్తి చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చెన్నకేశువులు, సిబ్బంది పాల్గొన్నారు.



పండ్ల మొక్కలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ, తదితరులు

## రంగమనాయునిపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

పుట్లూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని రంగమనాయుని పల్లి గ్రామంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సిలపై అనేక దాడులు, దౌర్జన్యాలతో పాటు ఎస్‌సి, బిసి కార్పోరేషన్లు వున్నా ప్రయోజనం లేదన్నారు. రైతుల మోటర్లకు మీటర్లు బిగించి ఎన్నికల వాగ్దానం మోసం చేశారన్నారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి ప్రతిపక్షాలపై బురదజల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్‌నాయుడు, శివశం కర్‌రెడ్డి, లక్షుమయ్య, భాస్కర్‌నాయుడు, రాజేష్‌నాయుడు, ఆదినారాయణరెడ్డి, వెంకటరమణ, దస్తగిరి, రంగప్ప, పెద్దయ్య, శ్రీనివాసులురెడ్డి, రవీంద్ర, తీర్థమయ్య, ఓబన్న, పెద్దిరాజు, చంద్ర, నగేష్, రాజు, రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నాయకులు

## మద్యం మత్తులో అటెండర్ నిర్వాహకం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

బాధ్యతాయుతమైన విధులకు మద్యం తాగి రావడమే కాకుండా ఆసుపత్రి వద్దకు వివిధ రకాల జంతువులకు చికిత్స కోసం వచ్చిన వారిపై దుర్భాషలాడడమే కాకుండా దీనిపై ప్రశ్నించిన సదరు వైద్యాధికారితో ఏకంగా మందు తాగి వచ్చానని అటెండర్ రాజేష్ చెప్పడంతో అక్కడకు వచ్చిన విలేకరులతో పాటు స్థానిక వైద్యాధికారి సైతం షాక్‌కు గురయ్యారు. దీంతో సదరు అటెండర్‌ను జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్‌కు సరెండర్ చేశారు. మరి ఉన్నతాధికారులు ఇలాంటి వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



మద్యం మత్తులో అటెండర్ రాజేష్

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

గాండ్లపెంట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి జగన్‌మోహన్, వైసిపి మండల కన్వీనర్ చంద్రశేఖరరెడ్డి, పలువురు దళిత నాయకులు శ్రీరాములు, కొండయ్య, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రహంతుల్లా, ఎంపిటిసి సభ్యులు మహమ్మద్ ఇక్బాల్, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, దళిత నాయకులు కొండయ్య, నరసింహులు, గోపాల్ నాయక్, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆధ్వర్యంలో నల్లచెరువులోని స్థానిక బస్టాండ్ కూడలినందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను, అడుగుజాడలలో నిడిచి సమాజానికి చాటిచెప్పిన మహోన్నతులు, బానిసత్వం, అంటరానితనం, అస్పృశ్యతపై పోరాడినయోధులు భారత రాజ్యాంగ నిర్మాత,మహామేధావి, బహుముఖ ప్రజ్ఞశాలి, దీనజనోద్ధారకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిపించి ఆయనను స్మరించుకున్నారు.

